BHARATH SAMACHAR DIGITAL

5, నవంబర్ 2026, గురువారం భారత్ సమాచార్

వైద్య ఖర్చులకు అండగా ఎమ్మెల్యే.. రూ.2 లక్షల ఎల్ఓసీ అందజేత



భారత్ సమాచార్, మెదక్ జిల్లా: వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అండగా నిలిచారు.

హత్నూర మండలం గుండ్లమచూర్ గ్రామానికి చెందిన సాయమొల్లా అక్షిత్ కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం ₹.2 లక్షల ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) అందజేశారు.

ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఎల్ఓసీ పత్రాన్ని అందించి, అక్షిత్ వైద్య చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయం కల్పించారు. వైద్య ఖర్చుల విషయంలో కుటుంబానికి భరోసా కల్పించేలా ఈ సహాయం అందించారు.

© 2026 Bharath Samachar